జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
ఆదివారం 20 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడలేని ముఖ్యమంత్రి వెంటనే

# రాజీనామా చేయాలి

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:
సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వాంసం చేసిన సంఘటన పై ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పందిస్తూ హిందువులు భక్తి శ్రద్ధలతో కోలుచుకునే ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వాంసం చేసిన సలీమ్ సల్మాన్ , వాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన జాకిర్ నాయక్ లను శిక్షించకుండా,శాం తియుతంగా ర్యాలీ చేస్తున్న

వివరాలు 2లో..

అనాధ బాలల కోసం భవిష్యజ్యోతి ట్రస్ట్ ఏర్పాటు

# అభినందనీయం

● కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు దాతలు తోడ్పాటును అందించాలని పిలుపు






ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:

నిజామాబాద్, అక్టోబర్ 19 : అనాధ బాలలకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలనే మహోన్నత సంకల్పంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భవిష్యజ్యోతి ట్రస్ట్ ను నెలకొల్పడం ఎంతో అభినందనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఈ ట్రస్ట్ కు అన్ని వర్గాలకు చెందిన దాతలు విరివిగా విరాళాలు సమకూర్చి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో అనాధ పిల్లల కోసం ఏర్పాటైన ట్రస్ట్ ను కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. శనివారం కోర్టు భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల అధ్యక్షత వహించగా, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, డిచ్పల్లి పోలీస్ బెటాలియన్ కమాండెంట్

వివరాలు 2లో..





# నిలకడగా గోదావరి నీటి మట్టం

బోధన్ ప్రతినిధి అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):

మంజీరా, గోదావరి, హరిద్ర నదుల కలయిక తో ప్రవహిస్తున్న గోదావరి పుణ్యక్షేత్రం ప్రస్తుతం నిలకడగా మారింది. సెప్టెంబర్ మాసంలో ఉరుకులు పరుగులు తీసిన త్రివేణి సంగమం బ్రిడ్జిని అనుకొని ప్రవహించి తీవ్ర పంట నష్టం జరిగింది . లోతట్టు ప్రాంతాల సోయా, పత్తి, మినుము పంటలు నిట మునిగాయి. పంటలను పరిశిలించటనికి వచ్చిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి శ్రీరామ్ సాగర్ గేట్లు ఎత్తివేశారు . నీళ్లు దిగాయి. పంట నష్టం వాటిల్లకుండా జరిగింది. అప్పటి నుండి నీటి ఉధృతి నిలకడగా మారింది. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు.



# నేడు జేపీసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు సన్మానం

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:
తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రాష్ట్ర సాధనలో ముందుండి జేఏసీని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాంకు నిజామాబాద్ నగరంలో టీఎన్జీవో భవన్ లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చైర్మన్ గోపాల శర్మ అన్నారు. శనివారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో జేఏసీ కన్వీనర్ గైని గంగారం, అధికార ప్రతినిధి వి.ప్రభాకర్, ఆధ్వర్యంలో మీడియా సమావేశం



# అనాధ బాలల కోసం భవిష్యజ్యోతి ట్రస్ట్ ఏర్పాటు అభినందనీయం

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు  దాతలు తోడ్పాటును అందించాలని పిలుపు

## పాల్గొన్న జిల్లా జడ్జి, సీ.పీ, బెటాలియన్ కమాండెంట్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, అక్టోబర్ 19 :** అనాధ బాలలకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలనే మహోన్నత సంకల్పంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భవిష్యజ్యోతి ట్రస్ట్ ను నెలకొల్పడం ఎంతో అభినందనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఈ ట్రస్ట్ కు అన్ని వర్గాలకు చెందిన దాతలు విరివిగా విరాళాలు సమకూర్చి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో అనాధ పిల్లల కోసం ఏర్పాటైన ట్రస్ట్ ను కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. శనివారం కోర్టు భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల అధ్యక్షత వహించగా, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, డిచ్పల్లి పోలీస్ బెటాలియన్ కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నా అనేవారెవరు లేని అనాధ బాలికలకు ప్రాధమిక దశ నుండే నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే దృక్పథంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నెలకొల్పిన ట్రస్ట్ కు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సాధారణంగా న్యాయ సేవాధికార సంస్థలు లోక్ అదాలత్ ల నిర్వహణ, న్యాయ పరమైన అంశాలపై అవగాహన సదస్సులు వంటి వాటికే పరిమితమవుతాయని, అందుకు భిన్నంగా నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అన్ని శాఖలను సమన్వయము చేసుకుంటూ విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుండడం ముదావహం అని ప్రశంసించారు. స్వీయ రక్షణ కోసం రికార్డు స్థాయిలో 11 వేల మంది బాలికలకు కరాటేలో శిక్షణ ఇప్పించడం, గ్రామాభివృద్ధి కమిటీల పనితీరును పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం వంటి అనేకానేక కార్యక్రమాలను డీఎల్ఎస్ఏ చేపట్టిందని గుర్తు చేశారు. ఇదే కోవలో అనాధ బాలలకు మెరుగైన విద్యను అందించాలనే సదాశయంతో ట్రస్ట్ ను నెలకొల్పడం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము అనాథలం అనే భావనను విడనాడి, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనాధ బాలలకు ఉచితంగా ప్రవేశాలు కల్పించిన కాకతీయ స్కూల్, రవి పబ్లిక్ స్కూల్, నిర్మల హృదయ్ పాఠశాలల యాజమాన్యాలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ, నిజామాబాద్ లోని బాలసదన్ లో ఆశ్రయం పొందుతున్న అనాధ బాలలకు నాణ్యమైన విద్యను ఇప్పిస్తూ, వారికి అన్ని విధాలుగా తోడ్పాటుగా నిలవాలనే ఆశయంతో భవిష్య జ్యోతి ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల చదువుతో పాటు వారికి అవసరమైన ఇతర సదుపాయాలన్ని ట్రస్ట్ ద్వారా సమకూరుస్తామని తెలిపారు. కోరిన వెంటనే 30 మంది అనాధ బాలికలకు ఉచితంగా ప్రవేశాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన కాకతీయ, రవి పబ్లిక్, నిర్మల హృదయ్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున జిల్లా జడ్జి కృతజ్ఞతలు ప్రకటించారు. అదేవిధంగా నలుగురు అనాధ బాలలను  పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ దత్తత తీసుకున్నారని తెలుపుతూ, సీ.పీ కనబర్చిన సేవా దృక్పథాన్ని అభినందించారు. అనాధ బాలలకు చక్కటి భవిష్యత్తును అందించేందుకు వీలుగా దాతలు భవిష్య జ్యోతి ట్రస్ట్ కు విరాళాలు అందించి తమ ఉదారత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ పేరిట ప్రత్యేకంగా నిజామాబాద్ నగరంలోని ఐ.సీ.ఐ.సీ.ఐ బ్యాంకు, నాందేవ్ వాడ బ్రాంచ్ లో అకౌంట్ ను తెరవడం జరిగిందని తెలిపారు. దాతలు తమ విరాళాలను భవిష్య జ్యోతి, అకౌంట్ నెంబర్: 354705001646, ఐ.ఎఫ్.ఎస్.సీ కోడ్: ఐసీఐసీ003547, ఐసీఐసీఐ బ్యాంకు, నాందేవ్ వాడ బ్రాంచ్ లో జమ చేయవచ్చని సూచించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, అనాధ బాలలను దత్తత తీసుకునే అవకాశం కలగడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తాను బదిలీపై వెళ్తున్నప్పటికీ దత్తత తీసుకున్న బాలలకు తనవంతు తోడ్పాటును అందిస్తుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి టీ.శ్రీనివాస్, ప్రైవేట్ విద్య సంస్థల నిర్వాహకులు రజనీకాంత్, సరళా మహేందర్, న్యాయాధికారులు, బాలసదన్ చిన్నారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడలేని ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహాన్ని ద్వాంసం చేసిన సంఘటన పై ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పందిస్తూ హిందువులు భక్తి శ్రద్దలతో కోలుచుకునే ముత్యాలమ్మ విగ్రహాన్ని ద్వాంసం చేసిన సలీమ్ సల్మాన్ , వాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన జాకిర్ నాయక్ లను శిక్షించకుండా,శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న హిందువులపై అమానుషంగా పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఎం ఐ ఎం నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారిన నయ నిజాం రేవంత్ ముఖ్యమంత్రి బాధ్యతలు మరచి ప్రవర్తిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లా ఆర్డర్ పూర్తిగా అదుపుతప్పిందని ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలనను గుర్తు తెచ్చే విదంగా రేవంత్ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు.హిందూ ఆడబిడ్డల పైన, హిందూ దేవి, దేవతలపైన, దేవాలయాలపైన దాడులు జరుగున్న ముఖ్యమంత్రి రేవంత్ ముస్లిం వర్గానికి కొమ్ముకాయడం అనేది దుర్మార్గం అన్నారు రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడలేని ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు...హిందూ దేవి, దేవతల పైన దాడులు చేస్తున్న  దోషులు ఎంతటివారినైనా  కఠినంగా శిక్షించాలని, మరల ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేదంటే 80% ఉన్న హిందువుల ఓపిక, సహనాన్ని పరీక్షస్తే తరువాత జరిగే పరిణామలకు ఈ సర్కారే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న తెలంగాణ యూనివర్సిటీ




**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్ 19 :-** తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఏ ఐ పీ ఎస్ యు నాయకులు మండిపడ్డారు.బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోగల అనేక డిగ్రీ పీజీ కళాశాలలో సెమిస్టర్ పరీక్షలు ఎంతో అద్భుతంగా వ్రాసినటువంటి విద్యార్థులకు పరీక్షా ఫలితాలలో మాత్రం ప్రతిసారి చేదు అనుభవం ఎదురవుతుందని అన్నారు.మే నెలలో నిర్వహించిన డిగ్రీ టు ఫోర్ సిక్స్ రెగ్యులర్ సెమిస్టర్ల ఫలితాలలో అనేకమంది విద్యార్థులు ఒక్కో సెమిస్టర్ లో మూడు నాలుగు పేపర్లు ఫెయిల్ అయినప్పటికీ మళ్లీ రివాల్యుయేషన్ ఫీజు కట్టి గత మూడు రోజుల క్రిందట రివాల్యుయేషన్ ఫలితాల్లో అనేకమంది విద్యార్థులు 80 శాతం అదే పేపర్లో ఉత్తీర్ణత సాధించారన్నారు. యూనివర్సిటీ పరిధిలో పరీక్ష పేపర్ల దిద్దుబాటులో ప్రొఫెసర్లు నిర్లక్ష్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. రివాల్యుయేషన్ పేరుతో ఇంప్రూవ్మెంట్ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ తమ నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ యూనివర్సిటీ పరిధిలో పెద్ద కుంభకోణం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్లు,ఫీజు రియంబర్స్మెంట్ లు రాక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురైతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రెగ్యులర్ వీసీలు లేకపోవడంతో సెమిస్టర్ ఫలితాలు అనేక అవకతవకలు జరిగాయని అన్నారు. ఇప్పటికైనా నూతన వైస్ ఛాన్సర్గా బాధ్యతలు చేపట్టిన యాదగిరిరావు ఇలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని వారు కోరారు.లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐపిఎస్యు నాయకులు రవితేజ,కీర్తన,అమూల్య, వెంకటేష్,కార్తీక్,కావేరి, మనిషా,అరుణ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సమస్యలు తెలుసుకున్న పోలీస్ కమీషనర్





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో " లిసిబ్బందికి గల సమస్యలను తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిదులుగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ హాజరయ్యారు. సిబ్బందికి ఉన్నటువంటి వారి సమస్యలు సందేహాలు, మరియు బాగోగులు గూర్చి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సత్వరచర్యలకు ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బందికి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరు మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలియజేశారు. సమాజంలో పోలీసుకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావు, అదనపు డి.సి.పి ( లా అండ్ ఆర్డర్ ) బస్వారెడ్డి, ఆర్మూర్, బోధన్, స్పెషల్ బ్రాంచ్, ట్రాఫిక్, ఆర్మూడ్ రిజర్వు సి.సి.ఎస్ , సి.సి.ఆర్.బి, ఎ.సి.పిలు, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు,  ఆర్.ఎస్.ఐలు, ఎ.ఆర్.ఎస్.ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్సుసిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరాంను కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత జిల్లా కేంద్రానికి మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్సీ,ప్రొఫెసర్  కోదండరాంను ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జే ఏసీ నాయకులు ఎమ్మెల్సీ కోదండరాంకు సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించి  త్వరలో సమస్య లన్నింటినీ సీఎం తో చర్చించి, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.  ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ , టీజీవో జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్ , టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దోళ్ల నాగరాజు, సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి , టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, , జాఫర్ హుస్సేన్, అతిక్, సంజీవయ్య, జాకీ హుస్సేన్, నిరంజన్ గౌడ్, ఉమా కిరణ్ తదితరులు హాజరయ్యారు.



## నేడు జేపసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు సన్మానం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:**తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రాష్ట్ర సాధనలో ముందుండి జేపసీని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాంకు నిజామాబాద్ నగరంలో టీఎన్జీవో భవన్ లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చైర్మన్ గోపాల శర్మ అన్నారు. శనివారం నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో జేపసీ కన్వీనర్ గైని గంగారం, అధికార ప్రతినిధి వి.ప్రభాకర్, ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదని గుర్తు చేశారు. ఆనాడు ఏ ఒక్క పార్టీతో తెలంగాణ రాష్ట్రం సాధ్యం కాదని మేధావులు, ఉద్యమ నాయకులు చర్చించి జేపసి ఏర్పాటు చేయటం జరిగిందని ఆ జేపసీ వాళ్ళని ఈనాడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. జేపసీ చైర్మన్ కోదండరాంకు ఎమ్మెల్సీగా నియమించిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మేధావులు విద్యావేత్తలు పార్టీలకు అతీతంగా నాయకులు విచ్చేసి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేపసీ చైర్మన్ గోపాల్ శర్మ, కన్వీనర్ గైని గంగారం, అధికార ప్రతినిధి ప్రభాకర్, కో-కన్వీనర్ ఎఫ్సీఎల్ భాస్కర్, పీఎంపీ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మోహన్, మైనార్టీ జేపసీ ఎస్కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు విద్యనందించడం అభినందనీయం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి...



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** అనాథ పిల్లలకు విద్యనందించడం అభినందనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవిష్య జ్యోతి ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకతీయ విద్యాసంస్థలతో పాటు రవి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు సుమారు 40 మంది విద్యార్థులను చదివిస్తున్నారు. అనాథలకు ఉచితంగా విద్యను అందిస్తున్న కాకతీయ విద్యాసంస్థల యజమాని రజినీకాంత్, ప్రిన్సిపాల్ రణదీష్ లను శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సన్మానించారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు...

### రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వెల్లడి.....



**ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్ :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. శనివారం డిచ్పల్లి మండలంలోని బీబీపూర్, ఖిల్లా డిచ్పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీవో శ్రీనివాస్రావుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, విండో చైర్మన్ రామచంద్ర గౌడ్, వైస్ చైర్మన్ కుమ్మరి చిన్న గంగారాం, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపెల్లి సాయి రెడ్డి, ఏవో సుధా మాధురి పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన







**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: నిజామాబాద్, అక్టోబర్ 19 :** జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర, బాలికల ఐ.టీ.ఐ ప్రాంగణాలలో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయాల నిర్మాణ పనులను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని అధికారులను ప్రశ్నించారు. మరో మూడు మాసాలలో ఏ.టీ.సీ కేంద్రాల భవన సముదాయాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే తొలివిడతగా మంజూరీ లభించిన నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లి ఐ.టీ.సీలలో ప్రవేశాలు చేపట్టినందున వీటి భవన నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారం సంబంధిత శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సైతం నిర్మాణ పనుల పరిశీలనకు విచ్చేసే అవకాశాలు ఉన్నందున నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వీటి నిర్మాణాల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# అక్టోబర్ 20న జరిగే యు సీ ఐ లో ఐఎఫ్టియూ విలీన సభ నుజయప్రదం చేయండి




- బి.మల్లేష్ రాష్ట్ర నాయకులు

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 19 :-** హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేడు జరిగే టి యూ సి ఐ లో ఐఎఫ్టియూ విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియూ రాష్ట్ర కమిటీ నాయకులు బి.మల్లేష్ పిలుపునిచ్చారు.బోధన్ పట్టణం రాకాసిపేట్ లో గల వాటర్ హౌస్ వద్ద మున్సిపల్ కార్మికులతో శనివారం నాడు వాల్ పోస్టర్లను అవిష్క రించారు.ఈసందర్భంగా బి.మల్లేష్ మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్ర మౌతుందని,ఆయా దేశాల ఆర్థిక సంక్షోభాల పర్యావ సానాల్లో,శ్రమ శక్తులపైనే తమ ప్రతాపాన్ని చూయిస్తున్నాయని, అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల్లో సైతం పాలకవర్గాలు ప్రజలపై,కార్మికులపై దోపిడీని,అణిచివేతను పెంచుతున్నాయని,లిబరలైజేషన్,ప్రయివేటైజేషన్,గ్లోబలైజేషన్ల తర్వాత యజమానులు,కంపెనీలుఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నాయని, కార్మికులను,ఉద్యోగులను శాశ్వతప్రాతిపదికన కాకుండాకాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ పద్ధతుల్లోనియమించుకుంటున్నారనిఅన్నారు.అభివృద్ధి అని ఎంత గొంతు చించుకున్నా పెట్టుబడిదారుల పెట్టుబడి కేంద్రీకరణ తప్ప మరొకటి లేదని విమర్శించారు.కార్మిక వర్గం అభద్రతా భావంతో కూటికోసం, కోటి తిప్పలుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలోకార్మికులు అనుభవిస్తున్న పాక్షిక చట్టాలను సైతం సవరించియజమాన్యాలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం మార్చి వేస్తున్నదనిమండిపడ్డారు.దేశంలోప్రధాన రంగాలైన ప్రభుత్వ రంగాలన్నింటినీ ప్రైవేట్ వారికిఅప్పజెప్పుతున్నదని అందులో పని చేసే కార్మికులనుతొలగిస్తున్నదని వి.ఆర్ ఎస్ ను ఇచ్చి ఇంటికి పంపుతున్నదని,కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ లను పెంచుతున్నదని అన్నారు.రైల్వే,నావిక,ఎయిర్,రక్షణ,బిఎస్ఎన్ఎల్,ఎల్ఐసి లాంటి సంస్థలను అప్పనంగా ఇవ్వడంప్రారంభించిందని,దేశ జనాభాలో 45 కోట్ల కార్మికుల్లో కేవలం 6 కోట్లు మాత్రమే సంగటిత రంగంలో ఉన్నారని మిగతా 39 కోట్లకు పైగా ఉన్న అసంఘటిత కార్మికులు కడు దరిద్రంలో జీవిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనాలు లేక ఈపీఎఫ్,గ్రాట్యూటీ,పెన్షన్లు రాక సామాజికభద్రత లేదని ఆందోళనచెందుతున్నారనితెలిపారు.బీమా చట్టము ధీమా లేకుండా ఉన్నదని,భవిష్య నిధి (ఈపీఎఫ్) కార్మిక బ్రతుకులకు భరోసా కల్పించడం లేదని తెలిపారు.ఈవిషయాలన్నింటినీచర్చించుకుని,భవిష్యత్తు దిశా నిర్దేశంకై,దేశవ్యాప్త ఉద్యమ నిర్మాణంలో భాగస్వామ్యానికై అక్టోబర్ 20న నిర్వహించే విరిగిన సభకు అధిక సంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గానికిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జే.మక్కయ్య,జ్ఞానేశ్వర్, వి.శంకర్,పోశెట్టి, సురేష్,దరి,గంగారాం, రాజు,సత్యనారాయణ,గంగాధర్,నారాయణ, రాజేందర్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ పాఠశాల లో వీర్ గాథ 4.0 అమరజవాన్ ల సంస్మరణ కార్యక్రమం



**ప్రజా జ్యోతి: ఆర్మూర్** క్షత్రియ పాఠశాల చేపూర్ లో వీర్ గాథా 4.0 ఆమరజవాన్ల సంస్మరణ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని సుబేదార్ అనుజ్ రాణా, హవాల్దార్ తంటారె మహీంద్రా లు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించినారు. స్కూల్ ప్రిన్స్ పల్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తన స్వాగత ఉపన్యాసం లో అతిథులకు స్వాగతం పలుకుతూ దేశరక్షణలో జవాన్ల ఆత్మ బలిదానలు ఎంతో గొప్పవని, వీటికి వెలకట్ట లేమని అన్నారు. సీ బీ ఎస్ ఈ విద్యాప్రణాళికలో భాగంగా వీర్ గాథ అనే ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నామని, ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలు విద్యార్థుల ఉజ్వల భవిష్యతకు ఎంతో తోడ్పాటును అందిస్తాయని అన్నారు. మొట్ట మొదటి పరమ వీర చక్ర అవార్డు పొందిన సోమనాద్ శర్మ ప్రాణ త్యాగం వలన శ్రీనగర్ ను కాపాడుకున్నా మని అన్నారు. కోశాధికారి అల్జపూర్ గంగాధర్ మాట్లాడుతూ మన భారత దేశం ప్రపంచం గర్వించదగ్గ దేశమని, భిన్నరకాల శీతోష్ణస్థితులు కలిగే యున్న ప్రత్యేక దేశమని, ఇటువంటి ప్రత్యేక శీతోష్ణ స్థితులు ప్రపంచంలో మరే దేశంలో లేవని అన్నారు. ప్రతిఒక్కరు తనకు జన్మనిచ్చిన తల్లి దండ్రులను, జన్మనిచ్చిన దేశాన్ని మరచి పోకుండా దేశభక్తిని పెంపొదించుకొని అత్యుత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాక్షించినారు. సెక్రటరీ అల్జపూర్ దేవేందర్ మాట్లాడుతూ దేశ భాషలన్నిటిని



గౌరవించాలని, మనది భిన్నత్వంలో ఏకత్వం కల్గి యున్న దేశమని, కార్గిల్ యుద్ధ వీరులు స్థానికులు అయిన బాదాం శ్రీనివాస్, ర్యాడ మహేష్ త్యాగాలను కొనియాడారు. దేశ రక్షణలో ఆత్మ బలిదానం చేసిన వీరులకు గుర్తు చేసుకుంటు రక్షణలో ఆత్మ బలిదానం చేసిన వీరులకు, ప్రస్థుతం సేవలు కొనసాగిస్తున్న సైనికులకు పాదాభివందనం గావించారు.సుబెదార్ అనుజ్ రాణా మాట్లాడుతు దేశ

# ధర్నా చౌక్ లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం..




## హిందూ ఆలయాల విగ్రహాలను విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఇటీవల రాష్ట్రంలో హిందూ ఆలయాలు, దేవత మూర్తులను ధ్వంసం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి తగిన విధంగా శిక్ష విధించాలని బజరంగ్దళ్, విహెచ్ పి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో వరుస ఘటనలకు నిరసనగా వారి ఆధ్వర్యంలో హిందూ దేవతామూర్తులపై ధ్వంసం చేస్తున్న హిందూ వ్యతిరేక వాదుల దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో దేవత మూర్తులపై మితిమీరుతోందని వీటి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే వరుస ఘటనలు చోటు చేసుకుంటున్నాయని మండిపడ్డారు. పైగా హిందూ దేవత మూర్తులపై ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వంతో పాటు పోలీసులు దేవతమూర్తులపై ఆలయాల పై దాడికి దిగినవారు మతిస్థిమితం సరిగాలేదని సర్టిఫికెట్లు ఇవ్వడం సరైనది కాదన్నారు. వైద్యులు ఇవ్వాల్సిన సర్టిఫికెట్ను ? విధంగాపోలీసులువారికి లేదనిచెప్పగలుగుతున్నారని మతిస్థిమితం ప్రశ్నించారు.ఇప్పటికైనారాష్ట్రంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండాప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):**
రెంజల్ మండలంలోని ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష జరిమానా విధించినట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు. కథనం మేరకు మండలంలోని నీలా గ్రామానికి చెందిన సాయినాథ్, మరియు శివశంకర్ అనే ఇద్దరు వ్యక్తులు డాయల్ 100కు ఫోన్ చేసి తాగిన మైకంలో న్యూసెన్స్ చెయ్యడంతో వారిని అరెస్టు చేసి బోధన్ సెకండ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. కోర్టు ఇద్దరికీ ఒక్కరోజు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు..

# ఆర్మూర్ లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:**వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఆర్మూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్మూర్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో బి ఆర్ ఎస్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహన దహనం చేశారు. ఈ సందర్భంగా ఆశాన్నగరి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందన్నారు.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం ఉందన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించడం మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదని, ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదన్నారు.

# విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

- ప్రధాన ఉపాధ్యాయులు కృపాల్ సింగ్







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బర్కత్ పురాప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృపాల్ సింగ్ అధ్యక్షత వహించి మా విద్యార్థుల కు సోమవారం నుండి సమ్మేటివ్ వన్ పరీక్షలు నిర్వహింపబడుతాయి. ప్రశాంతమైన వాతావరణం లో పౌష్టికాహారాన్ని అందించి పిల్లలను పరీక్షలకు సంసిద్ధం చేయాలని వారు తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భం గా పిల్లలు రోల్ ప్లే చిత్రలేఖనం వంటి ప్రదర్శనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆహార ప్రాధాన్యతను గురించి వివరించారు. పిల్లల సాధించే ఫలితాలతో సంబంధం లేకుండా వారిని అభినందించాలని కష్టపడి చదివే విధంగా వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కృపాల్ సింగ్ తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.